దుర్గాదేవిగా అమ్మవారు

వెంకటేశ్వర కాలనీలో అమ్మవారి మండపంలో ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ కార్పొరేటర్ భారతినాయక్

హైదర్‌గూడ ఆలిపోచమ్మ దేవాలయంలో అమ్మవారి పూజల్లో పాల్గొన్న భక్తులు

బంజారాహిల్స్,అక్టోబర్ 10: దేవీ శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వేంకటేశ్వరకాలనీ డివిజన్ల పరిధిలోని అమ్మవారి ఆలయాలు, మండపాల్లో జోరుగా పూజలు నిర్వహిస్తున్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పలు బస్తీల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో పూజలు నిర్వహించారు. జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ డివిజన్ పరిధిలోని ఫిలింనగర్, ఇందిరానగర్ ప్రాంతాల్లో అమ్మవారి మండపాలను దర్శించుకున్నారు.

ఎర్రగడ్డ: బోరబండ, ఎర్రగడ్డ డివిజన్లలోని వివిధ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. దుర్గామాత మండపాల వద్ద హోమాలను నిర్వహించారు. బోరబండ బస్ టెర్మినల్ వద్ద ఉన్న దేవాదాయ శాఖకు చెందిన ఆలయ ప్రాంగణంలో జరిగిన హోమంలో ఆలయ చైర్మన్ ఆనంద్, ధర్మకర్త శకుంతలతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు. వినాయకరావునగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద కిరణ్‌గుప్తా అనే భక్తుడి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. యూత్ ప్రతినిధులు బబ్లుగౌడ్, కుమార్, రాకేశ్, లఖన్, శివ, అనిల్ తదితరులు కిరణ్ గుప్తాను సన్మానించారు. స్వరాజ్‌నగర్ హరిహర క్షేత్ర ప్రాంగణంలో దుర్గామాత అలంకరణతో దర్శనమిచ్చిన అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో సందర్శించి పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కల్వల సత్యనారాయణరావుతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ శ్రీ పెద్దమ్మతల్లి శ్రీ దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి పోటెత్తారు.

మైలార్‌దేవ్‌పల్లి: వేదపండితుల మంత్రోచరణాల మధ్య హైదర్‌గూడ ఆలీపోచమ్మ దేవాలయంలో గురువారం హోమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ పూజల్లో గంగిడి నీరజపుల్లారెడ్డి, సీఐ నర్సింహశ్వేత, ఎస్సై చెట్టిగారి నరేందర్ పాల్గొన్నారు.

శంషాబాద్ రూరల్: నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం మండలంలోని సుల్తాన్‌పల్లిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి కుంకుమర్చన సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



సుల్తాన్‌పల్లి గ్రామంలో దర్గామాత పూజలో పాల్గొన్న మహిళలు

ఘనంగా చండీ హోమం

చండీహోమం నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

హిమాయత్‌నగర్,అక్టోబర్10: సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక విలువలను పెంపొందించుకోవాలని భూలక్ష్మి ఆలయం కమిటీ అధ్యక్షుడు తోట శివకుమార్ ముదిరాజ్ కోరారు.గురువారం నారాయణగూడలోని భూలక్ష్మి ఆలయంలో చండీ హోమం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్స్ శ్రీనివాస్ ప్రసాద్‌గౌడ్, ఐలమ్మ, నేతలు క్రిష్ణాగౌడ్, కుమార్‌యాదవ్, కిరణ్ కుమార్ గౌడ్, సంధ్య, సీతారం,గోవింద్ పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మ సంబురాలు

యూసుఫ్‌గూడ డివిజన్‌లో సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్

యూసుఫ్‌గూడలో మహిళలతో కలిసి కోలాటం ఆడుతున్న కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్

సద్దుల బతుకమ్మ వేడుకల్లో కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్‌కు బతుకమ్మను అందజేస్తున్న మహిళలు, బీఆర్ఎస్ నాయకులు

పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

దుస్తులను అందజేస్తున్న కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్

బండ్లగూడ, అక్టోబర్ 10: కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి తమవంతు బాధ్యతగా సౌకర్యాలను కల్పిస్తున్నామని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్ అన్నారు. దసరా పండుగను పుర్స్కరించుకొని కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్‌లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు నిత్యావసర వస్తువులతో పాటు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ వద్దకు రావాలన్నారు. వారికి అండగా నిలుస్తామని హామీ తెలిపారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

ఐడెంటి కార్డులు అందజేస్తున్న సీఐటీయూఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు, కాటేదాన్ క్లస్టర్ కన్వీనర్ జాజాల రుద్రకుమార్

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 10: కార్మికుల పక్షాన నిలబడి సీఐటీయూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, కాటేదాన్ క్లస్టర్ కన్వీనర్ జాజాల రుద్రకుమార్ అన్నారు. కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలోని పరిశ్రమల్లో పని చేస్తున్న వలస కార్మికులకు ఐడెంటి కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులకు ఐడెంటి కార్డులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఐడెంటి కార్డు, కేవైసీ ఇతర వసతులు కల్పిస్తే పరిశ్రమలో కార్మిక చట్టాల ప్రకారం వేతనాలు చెల్లించాల్సి వస్తుందని, కార్మికులు తమ హక్కుల కోసం సీఐటీయూ యూనియన్ ఏర్పాటు చేసుకుంటారని పరిశ్రమల యజమానులు ఐడెంటి కార్డులు ఇవ్వడం లేదన్నారు. పనులు చేసి ఇంటికి తిరిగి వెళ్తున్న సమయాల్లో పోలీసులు, ప్రభుత్వ అధికారులు ఇక్కడ ఎందుకు తిరుగుతున్నారు అని అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. సెప్టెంబర్‌లో కాటేదాన్ పారిశ్రామికప్రాంతంలోని వలస కార్మికులతో సర్వే చేపట్టడంతో వారి ఇబ్బందులను తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. దీంతో కార్మికులందరికి ఆధార్ కార్డు నంబర్‌తో కూడినటువంటి సీఐటీయూ సభ్యత్వం తీసుకొని ఐడెంటి కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో నిరంతరం కార్మికులు ఎలాంటి సమస్యలు ఉన్నా ముందుండి అక్కడకు చేరుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాటేదాన్ క్లస్టర్ కోశాధికారి భాస్కర్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బచ్చలకూర స్వామి, కార్యదర్శి వెంకటయ్య, శ్రీనివాస్, కార్మికులు పాల్గొన్నారు.

ముత్యాల పందిరి వాహనంపై శ్రీవారు

శ్రీనగర్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో నవాహ్నిక బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం శ్రీవారు ముత్యాల పందిరి వాహనంపై తిరువీధుల్లో ఊరేగారు. సాయంత్రం శ్రీనివాసుడికి తిరువీధి రథోత్సవం నిర్వహించారు. ఆలయ ఈవో శర్మతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు ఉత్సవాల్లో పాల్గొన్నారు.

–బంజారాహిల్స్,అక్టోబర్ 10:

ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ లా కోర్సుల పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. మూడేళ్ల ఎల్ఎల్‌బీ, మూడేళ్ల ఎల్ఎల్‌బీ ఆనర్స్, ఐదేళ్ల బీబీఏ ఎల్ఎల్‌బీ, ఐదేళ్ల బీ కామ్ ఎల్ఎల్‌బీ తదితర కోర్సుల అన్ని సెమిస్టర్ల రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేశామన్నారు

సమస్యలు పరిష్కరించాలి

మ్యాన్‌హోల్‌పై మూతలు లేకపోవడంతో సమస్యను మాజీ కౌన్సిలర్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు వెంకటేశ్‌కు వివరిస్తున్న మహిళలు

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 10: బస్తీలు, కాలనీల్లో పెరిగిపోతున్న సమస్యల కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అధికారులు వెంటనే చొరవ చూపి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలని మాజీ కౌన్సిలర్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు వెంకటేశ్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని మోహన్‌రెడ్డినగర్, సాయి బాబానగర్, వడ్డెర బస్తీ, ఆదర్శనగర్, బృందావన్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నెలకొన్న సమస్యలను స్థానిక ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమిషనర్ రవికుమార్‌ను కలిసి అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు వెంకటేశ్ మాట్లాడుతూ దసరా, దీపావళి, బతుకమ్మ పండుగల సందర్భంగా బస్తీలు, కాలనీల్లో సమస్యలు ఎక్కడవేసిన గొంగలి అక్కడే అన్నట్లు ఉన్నాయన్నారు.

ముదిరాజ్‌లను బీసీఏలో మార్చాలి

సమావేశంలో మాట్లాడుతున్న సురేశ్ ముదిరాజ్

ఖైరతాబాద్, అక్టోబర్ 10 : కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా ముదిరాజ్‌లను బీసీడీ నుంచి బీసీఏలోకి మార్చాలని ముదిరాజ్ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు అల్లాదుర్గం సురేశ్ డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివంగత వైఎస్ఆర్ ప్రభుత్వ హయాంలో ముదిరాజ్‌లను బీసీఏలో కలుపుతూ 2009లో జీవో నం. 15ను తీసుకువచ్చారని, కాని కొందరు హైకోర్టును ఆశ్రయించడంతో అది ముందుకు సాగలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి డిక్లరేషన్‌కు కట్టుబడి ఉండి ముదిరాజ్‌లను బీసీఏలోకి మార్చాలన్నారు. ముదిరాజ్ సంక్షేమ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలుగారి నర్సింహులు, గౌరవ అధ్యక్షుడు ఎడ్లబాబురావు, తోట సంజయ్, రమేశ్, కుమారస్వామి, శ్రీనివాస్, డాక్టర్ ఆనందమూర్తి పాల్గొన్నారు.

ఎంఏ ఇంటర్నేషనల్ స్టడీస్ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 10: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఏ ఇంటర్నేషనల్ స్టడీస్ పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెగ్యులర్ పరీక్ష ఫీజును వచ్చే నెల 1వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్టు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

బీపీఈడీ, డీపీఈడీ రీవాల్యుయేషన్‌కు దరఖాస్తుల స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 10: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీపీఈడీ, డీపీఈడీ పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్ దరఖాస్తుల స్వీకరణ గడువును పొడగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. ఈ ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.700 చొప్పున చెల్లించి ఈనెల 21 వరకు టీఎస్ ఆన్‌లైన్ సెంటర్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రూ.200 అపరాధ రుసుముతో కలిపి 23 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరేవారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి, ఈనెల 30వ తేదీ వరకు తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

ఆర్టీఐపై అవగాహన కల్పించడం అభినందనీయం

సదస్సులో మాట్లాడుతున్న జస్టిస్ భవానీ ప్రసాద్ తదితరులు

ఖైరతాబాద్, అక్టోబర్ 10 : ప్రజాస్వామ్య వ్యవస్థ సక్రమంగా నడవాలంటే సమాచార హక్కు చట్టమే ఏకైక ఆయుధమని వక్తలు అభిప్రాయడ్డారు.సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ సంయుక్తాధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సమితి జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గ్రంధి భవానీ ప్రసాద్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ఎందరో సామాజికవేత్తలు,సంఘ సంస్కర్తల త్యాగాల ఫలితంగానే దక్కిందన్నారు. చట్టం ఏర్పడిన తర్వాత అనేక విప్లవాత్మకమైన మార్పులు జరిగాయని, ప్రజాప్రతినిధులు, ప్రజలకు మధ్య జవాబుదారి తనం పెరిగిందన్నారు. సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తూ ప్రజలను జాగృతం చేస్తున్న సమాచార హక్కు పరిరక్షణ సమితిని అభినందించారు. డాక్టర్ కేశవులు మాట్లాడుతూ సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీల ఆధ్వర్యంలో అనేక సభలు, సమావేశాలు, సదస్సులు నిర్వహించామని, ఎన్నికల వేల ఓటర్ చైతన్య కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేశామన్నారు. సమితి కార్యకర్తలు అవినీతి అక్రమాలకు తావు లేకుండా బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు చొప్పరి శంకర్ ముదిరాజ్,శివాజీ, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి, సమితి ప్రతినిధులు అరుణ్, శివాజీ, మధు తదితరులు పాల్గొన్నారు.

మధుపార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

బతుకమ్మ సంబురాలు



కృష్ణకాంత్ పార్కు వద్ద బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

మణికొండలో బతుకమ్మలతో వస్తున్న మహిళలు

వెంగళరావునగర్, అక్టోబర్ 10 : జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడలోని కృష్ణకాంత్ పార్కు వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబురాలు వేడుకగా సాగాయి. కార్పొరేటర్ దేదీప్య విజయ్ నేతృత్వంలో మహిళలు బతుకమ్మ ఆట, పాటలతో సంతోషంగా గడిపారు.

మణికొండ, అక్టోబర్ 10: గండిపేట మండల పరిధిలోని మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పరిధిలో బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. ఆయా ప్రాంతాల్లో మహిళలు భారీ ఎత్తున తరలివచ్చి అందరు కలిసి బతుకమ్మలను ఆడారు. వివిధ రకాల పూలతో చూడముచ్చటగా బతుకమ్మలను తీయరు చేసి నెత్తిపై పెట్టుకొని సంబురాలకు తరలివచ్చారు.

మైలార్‌దేవ్‌పల్లి: చిత్తూ చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ... బంగారు బొమ్మ దొరికినమ్మ ఈ వాడలోన అంటూ బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. మైలార్‌దేవ్‌పల్లి, అత్తాపూర్ డివిజన్ పరిధిలో మహిళలు తీరొక్క పూలను పేర్చి బతుకమ్మలతో సందడి చేశారు.

డబుల్ బెడ్రూం గృహ సముదాయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



బతుకమ్మను ఎత్తుకున్న రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

ఎమ్మెల్యే కాలనీ రీక్రియేషన్ సెంటర్‌లో బతుకమ్మ సంబురాల్లో మహిళలు

బంజారాహిల్స్‌లోని ఎన్బీటీనగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి